# కనిపించని బిడ్డ కరుణించని దేవత

వేదకుమారి



కొద్దిగా చలివేస్తోంది దానికితోడు ఈదురు గాలికూడా మొదలయింది. అది అది వర్షం తుంపరు తుంపరలుగా పడుతోంది కాటేజ్‌లో మూలగనున్న నేలదగ్గర మోహన్ చలికాచుకోసాగాడు ఇంకొకప్రక్క ప్యూన్ రాములు నల్లదుప్పటి కప్పుకొని గురకపెట్టి నిద్రపోసాగాడు.

మోహన్ లేచి పెట్టెమీదనున్న సిగరెట్ తీసి వెలిగించాడు. ఏమి తోచుబాటుకావటంలేదు అనుకొన్నాడు మనస్సులో ఏదో వెలితిగా కనబడింది.

'ఛీ! వెధవది! అడవిలో ఉద్యోగం అనుకొన్నాడు మనసులో. పట్నంలో అతనికో అందమైన ఇల్లుఉంది ఇంటిముందు పూలతోట ఉంది. ఎక్కడికైనా తిరగడానికో స్కూటరు ఉంది. అదుపులో ఉంచే నాన్న ఉన్నాడు.

ఇక్కడ అడవి ఉంది. అడవిలో జంతువులున్నాయి కోయగూడెం ఉంది గూడెంలో అందమైన అమ్మాయిలున్నారు అవసరమైనప్పుడు కావాలనుకుంటే బాటిల్స్ అందించే నౌకరు. అడుకికి తేవడానికి కంట్రాక్టరూ ఉన్నారు.

సోమాలమ్మ అదుపులోనిక్కావటంలేదు అనుకొన్నాడు మళ్ళీ.

సరోజ తనఒడిలో గులాబిలా నలిగింది" "సరళ సాయం విచ్చిది ఆత్మహత్య చేసుకొంది'. "సత్యం తన సత్యాన్ని నాన్నదగ్గర నిల్పలేకపోయిందిగాని వెర్రిదయింది

వీరందరిముందు సోమాలమ్మ ఓ లెక్కాగాదు గాని సోమాలమ్మతో వాళ్ళను మించిన అందం ఉంది అందాన్ని మించిన అతిశయంకూడా ఉంది లేచి లెదర్ కేసులో హేవర్డ్స్ బాటిల్ తీసాడు. "ఈ చలికి విరుగుడు ఇదే" అంటూ గొణుగుకున్నాడు. పళ్ళతో కార్కు తీసి బాటిల్‌నోట్లో పెట్టుకొన్నాడు.

"ఊ! ఊ! ఊ!' మూలుగు.

ఆగిపోయాడు

ఏమిటబ్బా చంటిబిడ్డ ఏడ్పులాగుంది అనుకొన్నాడు నిమ్మదిగా రెండుగుటకలు త్రాగి కార్కుతో, సీసామూతమూసి పెట్టెపై ఉంచాడు

ఊ! ఊ మళ్ళీ అదేమూలుగు

'ఏమిటబ్బామూలుగు' అనుకొంటూ నిమ్మదిగా గూటిలో ట్యాటరీలైటుతీసి వీధితడిక తెరిచాడు

ఝుంమ్' మంటూ ఈదురుగాలి తడిక తలుపును లోపలికి త్రోసింది. విసురుగా వచ్చినగాలికి నేలలో నిప్పులు రాజుకున్నాయి. ప్రక్కనున్న గుడ్డిదీపం ఆరిపోయింది

వెంటనే తడికమూసి దీపం వెలిగించాడు.

మళ్ళీ అదే మూలుగు

తడిక జాగ్రత్తగా తెరచి బయటకువచ్చి తడిక మూసివేసాడు.

వర్షం చినుకులు తుంపర తుంపరలుగా పడుతున్నాయి. ఈదురుగాలి బాగా వీస్తోంది.

బయటకు ఎట్లా వెళ్ళడం అని గొణుక్కొంటూ తడికతీసి లోపలికివెళ్ళి రైన్‌కోటు కప్పుకొని పెట్టెమీద హేవర్డ్సుబాటిల్ జేబులోనిక్కి త్రోసి బయటకువచ్చాడు.

ఎటు బయలు దేరాలో అర్థం కాలేదు చీకటి. 'మళ్ళీ మూలుగు వచ్చినప్పుడు ధ్వనినిబట్టి ఏ మూలయినదీ గ్రహించ వచ్చునని వీధి అరుగులా ఉన్న చిన్న మట్టి దిబ్బమీద కూర్చొని సిగరెట్ ముట్టించాడు.

తాను ఊళ్ళో ఉన్నప్పుడు ఊరు చివర గుడి మండపం మీద ఇలాగే రాత్రిళ్ళు సరోజ కోసం గడిపాడు. ఆనాడు అలాగే కూర్చుండగా ఎంతసేపటికి సరోజ రాకపోయేసరికి విసుగుపుట్టి లేద్దామనుకున్నాడు సరిగా అదేసమయానికి గుడి ద్వారందగ్గర చంటిబిడ్డ ఏడ్పు వినబడింది. కాని ఏమీ చేయలేకపోయాడు బిడ్డదగ్గరకు వెళ్ళడమా మానడమా అనుకొనేసమయానికే సరోజవచ్చింది.

బహుశా అదే ఆఖరికలయిక.

'మోహన్! చంటిబిడ్డ ఏడ్పు విన్నావా?"

"...... ...... ......

"ఏతల్లి కని వదిలేసిందో! కరిరాత్మురాలు!"

...... ...... ....

"ఆ గొడవ మనకెందుకులేగాని మోహన్! ఎన్నాళ్ళు ఈదొంగచాటువ్యవహారాలు ..మన పెళ్ళి"

"అదే ఆలోచిస్తున్నా సరోజా "

"ఆలోచిస్తూకూర్చుంటే రోజులు దొర్లిపోతాయి. మీ నాన్నగారితో నువ్వు మాట్లాడతావా? లేక .."

పిల్లఏడ్పు పెదదయింది గుక్కపెడుతోందిబిడ్డ.

'సరోజాపద! ఇక్కడ ఉండటం మంచిదిగాదు"

'ఏది మంచిదిగాదు - మన పెళ్ళివిషయం గురించి మాట్లాడవు ..నాకు మూడోనెల మోహన్"

"సరోజా!"

"అప్పుడే మోహన్ పెళ్ళివిషయం ముందుతేల్చు! ఆ విడ్డ ఏడుపు వింటుంటే నాకేదో భయంగాఉంది"

ఊ! ఊ! ఊ . ఊ మూలుగు

ఆలోచనలు చెదరి పోయాయి.

ఎదురుగా నున్న చెట్లు దగ్గరే ఏడ్పు వినబడు తోంది అనుకొంటూ లేచి నడువ సాగాడు. తుంపర చినుకులు ముఖాన్ని తడుపుతున్నాయి. నేల తవతవ లాడుతూ బురదగా ఉంది. అప్పుడప్పుడు టార్చి లైటువేస్తూ అడుగులు తప్పుకు కాకుండా నడువ సాగాడు.

మళ్ళీ మూలుగు ఊ.. ఊ ఊ!

"ఎవరి తాలూకు బిడ్డో, అయినా కోయబిటు వంటి పిచప్పు పనులు చేయరే. ఆ సంఘపు కట్టు బాట్లే వేరు."

"పాపం సరోజకి ఎవడో మునలివాడ్నిచ్చి పెండ్లి చేశారు."

"పర్! పర్" చప్పుడు.

ఒక్కసారి అడుగులు తడబడ్డాయి. గుండె కొట్టుకొంది. అప్రయత్నంగానే టార్చి వెలిగింది.

వెంటనే ప్రక్కగా దూసుకొంటూ దుప్పి గెంతింది. గుండె కుదుటపడింది అడుగు ముందుకు సాగింది. నెమ్మదిగా ఎదురుగానున్న పొదలోనికి దూరాడు. తలవంచి అడుగులు వేస్తున్నాడు.

కిచ్ కిచ్ కిచ్ పిట్ట అరుపు

వెంటనే అదే మూలుగు.

దగ్గరకు వచ్చేశాను అనుకొంటూ తల పైకెత్తాడు. "అబ్బా! వెధవ గచ్చ పొద అంటూ తల వంచి చేత్తో తల తడుముకొన్నాడు.

పొద దాటి బయటకు వచ్చాడు.

ఎదురుగానున్న తురాయిచెట్టు క్రింద నిల్చు న్నాడు. ఎటు పోవాలో అర్థంకాలేదు.

కీచురాళ్ళ రొద బాగా వినిపిస్తోంది.

ఎక్కడో దూరంగా అడవి జంతువుల అరుపులు అస్పష్టంగా వినిపిస్తున్నాయి.

మరోప్రక్క ఉరవడిగా ప్రవహించే వాగు చప్పుడు. చాలా దూరం వచ్చాను అనుకున్నాడు.

అడవి! అడవి!

చుట్టూరా తుప్పలు కొండరాళ్ళ గుట్టలు.

ఒక్కసారి దడపుట్టింది.

"ఈ కొండలలో కొండ దేవతలు రాత్రులు తిరుగుతారు దొరా!" అన్న సింగన్న మాటలు జ్ఞప్తికి వచ్చాయి.

ఎక్కడో దూరంగానున్న కొండమీద చిన్న మంటలు. కొరివిదయ్యాలు కాగడాలుపట్టుకొని తిరుగుతూ మనుష్యులను మోసగించి మరో మార్గం చూపుతాయిఅన్నమాటలుచెవులలోప్రతిధ్వనించాయి.

మరుక్షణానికి ఆ కొండమీద కొద్దిగా కొద్దిగా మంటలు వ్యాపించడంతో అడవి అంటుకొంది అని పరిపెట్టుకొన్నాడు.

చేయి చుర్రుమంది.

సిగరెట్ వదిలేసి ఎదురుగా పొదపై పుచూసాడు.

"పచ్చటి కళ్ళు."

"ఇటె వస్తోంది." "ఏం చేయాలి? ఎక్కడికి పోవాలి?"

"లైటు వేస్తే..?"

"అబ్బో ఇంకేమైనా ఉందా?

జంతువు నిమ్మదిగా ముందుకు వస్తోంది.

చెమటలు పట్టాయి. గొంతు తడి ఆరి పోయింది.

కాళ్ళు వణక సాగాయి.

కళ్ళుమూసుకొన్నాడు ఒక్కక్షణం.

ఒక్కటే గెంతు.

జంతువు గెంతింది.

కళ్ళు తెరిచాడు. జంతువు పారి పోయిందనే ధైర్యంతో టార్చిఫోకస్ చేసాడు.

"చెవుల పిల్లి."

పొదలోనికి పోతోంది.

ధైర్యంతో ఊపిరి పీల్చాడు. ముఖాన్ని పట్టిన చమట తుడుచు కొన్నాడు.

"ఊ! ఊ......ఊ! ఊ... ఊ! మూలుగు

"గట్టిగా ఈల వేస్తున్న శబ్దం,"

గూడెంలో కుక్కలు మొరిగాయి.

"ఏం చేయాలి?"

"ఎటు పోవాలి?

ఈల శబ్దం ఉధృతంగా ఉంది.

కుక్కల పరుగులు చప్పుడు.

"ఎలుగు బంటే!!"

"దగ్గరలోనే ఉండి ఉంటుంది."

కీచు రాళ్ళ రొద.

అక్కడక్కడఉన్న పాముల బుసబుసలు,

వెదురు పొదల వేణునాదాలు,

ఊహించుకోలేకపోయాడు,

సిగరెట్‌తీసి వెలిగించి బాటిల్‌తీసి రెండు గుక్కలు త్రాగి జేబులో వేసుకొని నెమ్మదిగా అడుగులు వేయసాగాడు.

ఈల శబ్దం ఆగి ఆగి వస్తోంది.

"వెధవ ఎలుగుబంటి కాటేజి దగ్గర పుట్టల దగ్గరకే రావాలా?"

"ఎటు పోవాలి?"

"ముందుకుపోతే మూలుగు"

"కాటేజివైపు ఎలుగు"

"గూడెంలో కుక్కల అరుపులు."

"మిగిలిన ప్రక్క వాగు పరుగులు పెడుతోంది ఈ సమయంలో అటు అసలే పోకూడదు."

"గూడెంలోనికే పోవాలి."

టార్చిలైటు వేయకుండా నడువసాగాడు.

వర్షం హెచ్చింది.

ఉరుములు.

మెరుపులు మెరుస్తున్నాయి.

"అబ్బ! గూడెం దగ్గరకు వచ్చేశాను" అను కొంటూ త్వరగా అడుగులు వేయసాగాడు.

"ఎలుగుబంటి కాటేజి దగ్గరలోనే ఉండాలా! లేకపోతే కాటేజికిపోయి ఓ రెండు బాటిల్స్ ఓపెన్ చేయవచ్చుగదా! ఈ వాతావరణంలో అదే సరైన మందు."

"కుక్కల అరుపులు ఎక్కువయాయి. తప్పదను కొంటూ టార్చిలైటు వేశాడు.

కుక్కలు అరుస్తూనే ఉన్నాయి

"ఊ! ఊ!...మూలుగు."

"ఇదేమిటి? ఇక్కడ ఈ మూలుగు."

ఆశ్చర్యపోయాడు, భయం వేసింది.

"సింగన్నా! సింగన్నా!" తడిక తలుపు తట్టాడు.

"లేడుదొరా!" ఆడగొంతు జవాబు.

"తలుపుతియ్యి సోమాలమ్మా"

"తీస్తున్నాదొరా!" అంటూ తలుపుతీసింది.

"సింగన్న ఏడీ?"

"సంతకు వెళ్లాడుదొరా!" జవాబు.

"సంత రేపుకదా!"

"కొంకిణిలో సంత రేపుదొరా! ఈయాల నాగులగూడెం సంత రెడ్లందరూ పెళ్లేరుదొరా!"

"ఉహూ!"

"ఏంపని సామీ?"

"అబ్బే ఏంలేదు" అన్నాడు బెట్టుగా ముఖం తుడుచుకొంటూ.

"తడ్సిన్నావు లోనికిరాదొరా!" అంది లోప లికి తప్పుకొంటూ

"మంచి అవకాశం!" అనుకొంటూ మూల నున్న నెగడుదగ్గర ముక్కాలపీటమీద కూర్చు న్నాడు. సోమాలమ్మ తడికతలుపు దగ్గరగామూసి లోనికి వచ్చింది.

"ఊ! ఊ! మూలుగు."

ఉలిక్కిపడ్డాడు.

"సోమాలమ్మా!"

"ఏం దొరా!"

"ఆ! అదే... ఆ మూలుగు..."

"బందిపులు సు పక్షిదొరా!"

ఒక్కసారి కుంగిపోయాడు. ఎంతో తృప్తితో ఊపిరిపీల్చాడు

"ఏమ్ధాండీ"

సోమాలమ్మ ఉలిక్కిపడింది.

"ఏమ్ధాండీ"

"ఏం దొరా"

"మంచినీళ్ళ"

"ఇస్తున్నదొరా" అంటూ గదిమూలనున్న కుండదగ్గరకు నడిచింది.

రెప్పవేయకుండా చూడసాగాడు.

"సోమాలమ్మా!" అనుకొన్నాడు మనస్సులో.

"అందం అంటే ఏదే! నువ్వు అడవిమల్లె పువ్వువి."

"సుమలతాదేవి అందం నీ అందంముందు దిగ దుడుపే" "మంచినీరు సామీ" అన్న పిలుపుతో ఆలో చన్లు చెదిరి పోయాయి. అప్రయత్నంగానే గ్లాసు అందుకొని మంచినీళ్ళు ఓ రెండుగుటకల్లో త్రాగే సాడు.

"అబ్బ ఎంత అందమైన చేతులు" అను కొంటూ "సోమాలమ్మా" అన్నాడు పైకి.

"ఏం దొరా!" అన్నట్లు అతనిముఖంలోనికి చూచింది.

"నాగన్నకు ఉదుటియా ఇవ్వావటగా!"

"అది ఊసెత్తకు దొరా!

"నాగన్నకు నువ్వంటే ఇష్టమేగా! బనా మీ కులంలో మీకు ఇష్టంలేకపోతే ఎప్పుడనుకొంటే

[మిగతా 54 వ పేజీలో]

త్నంచేయాలి పది మాత్రలవరకు ప్రయత్నించాలి తరువాత ఉభయులు 'నమః' అని గాలివిడవాలి ఇల్లా మూడుసార్లు చేయాలి

8 వ రకంలోలాగా ఒకరు నిల్చొబడాలి రెండో వారు అతనినడుము గట్టిగా పట్టుకొనివుండాలి ఉభయులు "ఓం" అని గాలిపీల్చాలి కుంభించివుండాలి మొదటివారు అక్కడనుంచి కదలకుండా వుండుటకు గట్టిగా ప్రయత్నించాలి రెండోవారు తనవైపు లాగుకొనుటకు గట్టిగా ప్రయత్నించాలి 10 మాత్రలు గట్టిగా ప్రయత్నించి 'నమః అని గాలి ఉభయులు విడవాలి. ఇల్లా మూడుసార్లు చేయాలి

9 వ రకంలోలాగా ఒకరు నిల్చబడి వుండాలి రెండోవారు ఒకటవవారి నడుముమీద చేతులు వేసి వుండాలి.

ఓం' అని ఉభయులు గాలి పీల్చాలి. కుంభించాలి ఒకటవవారిని రెండోవారు గట్టిగా నెట్టాలి ఒకటవవారు గట్టిగా కదలకుండా చూచుకోవాలి రెండోవారు ఒకటవవారిని కదలించుటకు గట్టి ప్రయత్నం చేయాలి. పదిమాత్రలవరకు ప్రయత్నించి 'నమః" అని ఇద్దరు గాలి విడవాలి. ఇల్లా మూడుసార్లు చేయాలి.

10 వ రకంలోలాగా ఒకటవారు గట్టిగా బోర్ల పడుకొని నేలకు ఆనుకొని ఉండాలి. రెండోవారు బోర్ల పడుకున్నవారిని వెల్లకిలా చేయుటకు గట్టిగ ప్రయత్నించాలి

"ఓం" అని ఉభయులు గాలి పిల్చాలి కుంభించి వెల్లకిలా చేయుటకు రెండోవారు వెల్లకిలా రాకుండా మొదటివారు గట్టిగా ప్రయత్నించాలి. పది మాత్రలవరకు గట్టిగా ప్రయత్నించి 'నమః అని ఉభయులు గాలినివిడవాలి ఇల్లా మూడు సార్లు చేయాలి.

11 వ రకంలోలాగా ఒకరు వెల్లకిలా పడుండాలి మోకాళ్ళు వంచుకోవాలి రెండోవారు పాదాలమీద ఒకటోవారి కాళ్ళదగ్గర కూర్చోవాలి ఒకటవవారి పిక్కల, తొడల మధ్య రెండోవారు రెండుచేతుల వ్రేళ్ళు ఒక దానిలో ఒకటి దూర్చి పెట్టుకొని వుండాలి ఉభయులు 'ఓం" అని గాలి పిల్చాలి కుంభించాలి 1 వ వారు మోకాళ్ళవద్ద పిక్కలు తొడలు బిగించి మోకాళ్ళక్రింద కదలకుండా రాకుండా చూచుకోవాలి, రెండోవారు మొదటివారి మోకాలు క్రింద భాగం ఎత్తటానికి గట్టిగా ప్రయత్నించాలి పది మాత్రలు వరకు ప్రయత్నించాలి ఉభయులు "నమః' అని గాలిని విడవాలి ఇల్లా మూడుసార్లు చేయాలి

12 వ రకంలోలాగా ఒకరు వెల్లకిలాపడుండాలి మోకాళ్ళు రెండు వంచాలి మోకాళ్ళు రెండు గట్టిగా అదిమి ఉంచాలి

రెండోవారు ఒకటవవారి మోకాళ్ళ దగర పాదాలమీద కూర్చోవాలి ఒకటవవారి మోకాళ్ళు చేతులతో ఎట్టుకోవాలి. ఉభయులు ఓం అని గాలి పీల్చాలి ఒకటవవారు మోకాళ్ళు వెడల్పుగా రాకుండా గట్టిగా అదిమిపెట్ట వుంచుకోవాలి. రెండోవారు మోకాళ్ళు వెడల్పు చేయుటకు గట్టి ప్రయత్నం చేయాలి పది మాత్రలవరకు ప్రయత్నించాలి ఉభయులు "నమః" అని గాలి విడవాలి ఇల్లా మూడుసార్లు చేయాలి

## ఫలితాలు

ఉభయుల నరములకు అమిత బలము చేకూరుతుంది నరముల బలహీనత నివారణమవుతుంది గాలిని పూరించి కుంభించి ఏనుగు బలంగల వారినైనను లాగగల శక్తి ఆర్జించగలుగుతారు. నరాల బలహీనతకు అనేక మంది స్త్రీ పురుషులు అనేక వేల రూపాయలు వెచ్చించి మందులు మాకులు వాడుతాడు రోజూ ట్రాన్స్ఫర్ ఆఫ్ స్ట్రెంక్త్" ఇద్దరు కలిసి పది నిమిషాలు మాత్రం ఆచరించిన నరాల బలహీనత మటుమాయమయి నరాలకు గొప్ప శక్తి ఏర్పడి సింహబలులు అవుటకు ఆస్కారం వుంది.

ఇంద్రియనష్టం విదురలో ఇంద్రియం జారిపోవుట గృహస్థులకు సంభోగములో త్వరితస్ఖలన మగుట మటుమాయమయిపోయి ఇంద్రియం గట్టిపడి సంభోగ సౌఖ్యం ఆనందం కలుగచేస్తుంది.

స్త్రీలకు ముట్టుకుట్టునొప్పి హిస్టీరియా నరముల బలహీనత గుండెదడ, నీరసము నివారణమయి పురుషులతో సమానముగల బలవంతులగుటకు ఆస్కారంవుంది. సర్వవ్యాధులు నివారణ మవుతాయి.

నరములకు బలము గలుగజేయుటకు యింత సులభమయినమార్గం యోగములో మరియొకటి లేదు. బలముగలవారు బలహీనుల కలిసిచేసి బలహీనులకు ఆయురారోగ్య భిక్షపెట్టిన వారగుదురు బలహీనులయిన తమభార్యలను ఎట్టి మందులతో నిమిత్తం లేకుండా తమంతటి బలముగల వారిగా జేయుటకు యింతకంటె మరియొకమార్గం లేదు

బలహీనులయిన తమశిష్యులను బలవంతులుగా చేయుటకు యింతకంటె మరి ఒక మార్గంలేదు,

బలమును కోల్పోయిన బలవంతులు తిరిగి బలమును ఆర్జించుటకు యింతకంటె మరిమొకసాధన లేదు. తొంభైయేళ్ళ వయోవృద్ధులను నహితం.

# కనిపించని బిడ్డ

[52 వ పేజీ తరువాయి]

అప్పుడు ఉమలిమాలిచ్చేయవచ్చా!"

"... . ... ..."

"సింగన్నకు కూడా..."

"దొరా..."

"సోమాలమ్మా!" అంటూ జేబులో ఉన్నబాటిల్ బయటకు తీసాడు.

"ఏమిటి దొరా' అంది ఆతృతతో నిమ్మదిగా సోమాలమ్మ. ఏమని చెప్తే నీ కర్థమవుతుంది ఖరీదైన సారాకావాలా ' అంటూ కార్కుతీసాడు.

"వద్దు దొరా!"

"మిరుత్రాగే ఇప్పువ్వు సారాకన్న బాగుంటుంది" అంటూ బాటిల్ నోట్లో పెట్టుకొని రెండు గుటకల్లో బాటిల్ ఖాళీచేసాడు,

దొరా?"

సోమాలమ్మ పిలుపులో కోటివేణువులు మ్రోగినట్లయింది.

కళ్ల రెప రెపలాడించి చూచాడు,

సన్నటి నూనె దీపపు వెల్తురులో సోమాలమ్మ దేవతలా కన్పించింది.

"అందమైన అపరంజి బొమ్మ అపరరతీ దేవి" అనుకొన్నాడు.

"సోమాలమ్మా!" అంటూ పీటమీద నుండి లేచి రెండు అడుగులు ముందుకు వేసాడు.

"సింగన్నకు కూడా ఉదులియా ఇచ్చేయ్"

"దొరా"

"నాతో పట్నం తీసుకువెళ్తాను నీకు స్వర్గం చూపిస్తాను."

"దొరా..." సోమాలమ్మ రెండడుగులు వెనకకు వేసింది.

ఎక్కడో ఉరుము ఉరిమింది.

"ఊ ఊ" పులుగు పక్షి అరుపు

"సోమాలమ్మా నీవు నా దేవతవు" అంటూ చేయిచాపాడు

'దొరా...నేనటువంటి దాన్నిగాను దొరా!' అంది చేతులు జోడిస్తూ

సోమాలూ! మి కులంలో ఇదేమీ తప్పుగాదుగా రేపే సింగన్నకు ఉదులియా...!"

"దొంగ సచ్చినోడా..."

"సోమాలమ్మా"

"చెయ్యి వదులు"

కళ్ళు తిరిగాయి దవశ 'గుంయ్' మంది మైకం వదిలింది.

కళ్ళు నెమ్మదిగా తెరిచాడు

సోమాలమ్మ అందమైన అపరకాళిలా కనబడింది నెగడులో కొరకంచు ఆమె చేతిలో ఉంది,

ఖంగు తిన్నాను రెండవసారి ఖంగు తిన్నాను అనుకొంటూ తడిక తలుపు తీసి బయటకు వచ్చి కాటేజ్ వైపు దారి తీసాడు.

దూరంగా మెరపు మెరసింది.

వర్షం చినుకులు ఎక్కు వయాయి.

వాగులో వరదనీరు ఉద్భతంగా శబ్దం చేస్తోంది.

అడివిలో జంతువుల అరుపులు అప్పుడప్పుడు విని పిస్తున్నాయి.

ఈదురు గాలికి వెదురు పొదలలో నుండి వేణునాదం వినిపిస్తోంది.

కీచురాళ్ళ రొద ఎక్కువయింది, ఎలుగుబంటి పుట్టలో ముట్టెఉంచి ఊళ శబ్దం చేస్తోంది,

గూడెంలో కుక్కలు మొరుగుతున్నాయి బండిపులుగు చంటి బిడ్డలా మూలుతోంది. గుడిసెలో సోమాలమ్మ వెక్కి వెక్కి ఏడుస్తోంది.

★